**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28.06.2018.**

# అంకిత భావం, సేవా దృక్పదంతో విధులు నిర్వహించాలి

***విజయవాడ పోలీస్ కమీషనర్***

శాఖాపరమైన పరిపాలనా ప్రక్రియలో భాగంగా మరియు ప్రజలకు మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు గాను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సర్వీసు ప్రాతిపదికన అర్హతను బట్టి 112 మంది పోలీస్ కానిస్టేబుళ్ళను హెడ్ కానిస్టేబుళ్ళుగా, 17 మంది హెడ్కానిస్టేబుళ్ళను ఏఎస్ఐ లుగా పదోన్నతులు కల్పించడంతో పాటు వారికి వివిధ పోలీస్స్టేషన్‌లు, ప్రత్యేక విభాగాల్లో పోస్టింగులు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో పదోన్నతులు పొందిన సిబ్బందితో ది.28.6.18న పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... పదోన్నతి పొందడమంటే మనపై మరింత బాధ్యత పెరిగిందని గుర్తుంచుకోవాలన్నారు. కాబట్టి వృత్తినైపుణ్యంతో గతంకంటే మెరుగైన పని తీరును ప్రదర్శించి చురుగ్గా విధులు నిర్వహించాలన్నారు. పాత రోజులతో పోల్చితే ప్రస్తుతం అవలంభిస్తున్న శాఖాపరమైన చర్యలు, ఫ్రెండ్లీ పోలీసింగ్ మరియు వివిధ సామాజిక కార్యక్రమల వలన పోలీసులపై ప్రజలకు ఉన్న దురభిప్రాయం చాలావరకు తొలగిపోయి ప్రజలకు చేరువకావడం, తద్వారా ప్రజా మన్ననలు, సహకారంతో శాఖాపరంగా కొన్ని విజయాలు సాధించినప్పటికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, విజయవాడ పోలీసులంటే రాష్ట్రానికే రోల్‌మోడల్‌గా నిలవాలని తెలియజేశారు.

ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం అందరికీ రాదని తెలియజేస్తూ, సక్రమంగా డ్యూటీ చేయడమంటే ప్రజలకు సేవచేయడమే అని గుర్తుంచుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించే బాధితులను చిరునవ్వుతో పలకరించి మరింత మెరుగైన సేవలు అందించాలని తద్వారా విజయవాడ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

--xx--